విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19, జనవరి 2023

ఆర్థిక సాయం అందలేదు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు సాగు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని ఉపాధి సిబ్బంది తెలపడంతో నాకున్న సొంత పొలంలో 0.50 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్స్ పండ్ల తోటను సాగు చేశానని పెద్దయమ్మనూరు గ్రామానికి చెందిన రైతు గాండ్ల సుధాకర్ డ్వామా పిడి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

బుధవారం మండలంలోని పెద్దయమ్మనూరు, సర్వాయిపల్లె గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను డ్వామా పిడి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పండ్లతోటల పెంపకానికి సంబంధించి ఇంతవరకు నిధులు మంజూరు కాలేదన్నారు. జిల్లాకు సంబంధించిన బకాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. జిల్లాలో 380 ఎకరాల్లో జామా, మామిడి, మునగ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్స్, వివిధ రకాల పండ్ల తోటలను సాగు చేసినట్లు ఆయన వివరించారు. సాగుకు సంబంధించి మూడు సంవత్సరాల పాటు వంద శాతం నిధులు నిర్వహణకై సాగుచేసిన పంట రకం బట్టి రూ లక్ష నుండి రూ.1.80 లక్షలు వరకు ఎకరాకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి రూ.68 లక్షలు వివిధ రకాల వేతనాలకు సంబంధించి బకాయిలు ఉన్నాయన్నారు. ఎనిమిది లక్షల జాబ్ కార్డులు ఉండగా ఇప్పటివరకు మూడు లక్షల వ్యవసాయ కూలీల జాబ్ కార్డులు ఆధార్ అనుసంధానం చేయడం జరిగిందన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 75 లక్షల పని దినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 56 లక్షల పని దినాలు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం జిల్లాకు అదనంగా 22 లక్షల పని దినాలను పెంచిందన్నారు. కార్యక్రమంలో ఏపిడి సాంబశివరావు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపీవో రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి నాయకులు నీచ రాజకీయాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తనను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకనే తన బంధువులను అడ్డుపెట్టుకొని వైకాపా నీచ రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు.

బుధవారం ఆమె తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల మద్దతు కలిగిన తనను నేరుగా ఎదుర్కొనలేక ప్రత్యర్థులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. మీరు చేసే చర్యలు నాకు మరింత ఓటు బ్యాంకు పెరిగేందుకే పనికొస్తాయన్నారు. నేను ఎవరికి భయపడనని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. వైసిపి నాయకులు నన్ను లక్ష్యంగా చేసుకొని నాతో పాటు మా కార్యకర్తలపై పోలీసుల సహాయంతో కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. టిడిపి, బిజెపి కార్యకర్తలు ఇద్దరు తాగి గొడవపడిన కేసులో మా తెదేపా కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేశారన్నారు. మా కేసును ఇంట్రెస్ట్ గా తీసుకుని దర్యాప్తు, అరెస్టు చేయడంలో పోలీసులు సక్సెస్ అయ్యారన్నారు. మేము ఇస్తే పోలీసులు కేసు కూడా తీసుకోలేదన్నారు. అధికార పార్టీ మద్దతు లేకుండా ఇదంత జరుగుతుందన్నది అందరికీ తెలుసు అని నన్ను టార్గెట్ చేసే విషయం ప్రజలు గమనించాలన్నారు. మా కేసులపై అంత ఇంట్రెస్ట్ గా పనిచేసిన పోలీసులు ఆళ్లగడ్డ పరిధిలో రెండు గుర్తుతెలియని వ్యక్తుల శవాలు లభ్యమైతే ఆ కేసు విషయం మర్చిపోయారన్నారు. మా ఇంటికి ఎదురుగా ధర్నాకు దిగిన సంఘటనపై మీడియా కూడా వాస్తవాలు తెలుసుకొని రాయాలని ఆమె హితవు పలికారు. తమకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ఈనెల 27న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాదయాత్రకు నంద్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో యువత తరలి రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలో క్షుద్ర పూజలు...భయాందోళనలో విద్యార్థులు

విశాలాంధ్ర-డోన్ : మండల పరిధిలోని దొరపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు నిర్వహించారు.

ఉదయం అటువైపు వెళ్లిన స్థానికులు గుర్తించారు. పాఠశాల ఆవరణలో చుట్టూ ఇనుప మేకులు కొట్టి ఎముకలు, పుర్రె ఉంచి ఉండడంతో ప్రజలకు భయానికి గురయ్యారు. ఈ విషయం ఊరంతా తెలియడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామస్తుల చేశారా లేక వేరే వారు ఎవరైనా చేశారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్షుద్ర పూజలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ దొరపల్లి పాఠశాలలో క్షుద్ర పూజలు చేసిన వారిని గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్ చేశారు. బుధవారం దొరపల్లి పాఠశాలలను నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ డోన్ మండల కార్యదర్శి రణత్ మాట్లాడుతూ డోన్ మండల పరిధిలోని దొరపల్లి గ్రామంలో సంక్రాంతి సెలవులు కావడంతో ప్రభుత్వ పాఠశాల మూసి వేయడం జరిగిందన్నారు. దాని అనుకూలంగా చేసుకొని పాఠశాల ఆవరణంలో క్షుద్ర పూజలు చేశారు అని వారు తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ క్షుద్ర పూజల వలన దొరపల్లె గ్రామ ప్రజలు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు.కావున వారికి మనోధైర్య నింపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ముఖ్యనాయకులు మనోజ్, హాజి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

విశాలాంధ్ర-నందికొట్కూరు : రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో 8వ వార్డులో మాండ్ర ఇంటింటికి వెళ్లి ఇదేం కర్మ

మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్రం చీకటిమయమైందనారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు, గ్యాస్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం జరిగిందని ప్రజలు వాపోయారన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ మార్కెట్ చైర్మన్ గుండం రమణారెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, అల్లూరు సర్పంచ్ లక్ష్మయ్య, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మాండ్ర రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, తిమ్మారెడ్డి, జై సూర్య, గొల్ల తిరుపతయ్య, గొల్లమని, వెంకటేశ్వర్లు బాలకృష్ణ, బలరాముడు పాల్గొన్నారు.

రహదారి భద్రతా కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - నంద్యాల : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం

కలెక్టరేట్ లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో స్వచ్ఛత పక్వాడ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా కరపత్రాలను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యాశంకర్ నాయక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రోడ్డు భద్రతలో భాగంగా ప్రజలు సమయపాలన పాటించాలని, రోడ్డు నియమాలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతా చాలా ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డ్రైవర్లు, పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి ఎస్ఐగా రమణయ్య బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు.గత నవంబర్ నెల నుండి దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళిన ఎస్ఐ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు తిరిగి విధుల్లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనదారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

టిడ్కో బాధితుల పక్షాన పోరుబాట

విశాలాంధ్ర-రుద్రవరం : రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం జగనన్న కాలనీలలో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాల బాధితుల పక్షాన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాటను నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ కార్యదర్శి కొమ్ము భాస్కర్ , మండల కార్యదర్శి బాల నరసింహుడు లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రైవేటు నివాసంలో వారు టిడ్కో ఇళ్ల నిర్మాణాల బాధితుల పక్షాన పోరుబాట గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగ నరసింహుడు ,సుబ్బరాయుడు ,వెంకటేశ్వర్లు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మహానంది : మండలంలో జగనన్న గృహాల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోవు అని, కేవలం బేస్ మఠం లెవెల్ కు మాత్రమే సరిపోతున్నాయి. కావున జగనన్న గృహాల లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా పోరుబాట వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల 30వ తేదీ వరకు జగనన్న గృహాల లబ్ధిదారులను కలవడం జరుగుతుంది. లబ్ధిదారులతో సంతకాలు చేపించుకున్న అర్జీలను తీసుకొని ఫిబ్రవరి 6వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరుగుతుంది. అందరూ కలిసి తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహానంది మండల కార్యదర్శి వీరప్ప సహాయ కార్యదర్శులు మహేశ్వరమ్మ, గురుమూర్తి,మద్దమ్మ, శ్రీ నగరం శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర-పగిద్యాల : మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలోని జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటా యిం చాలని సీపీఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు, రమేష్, మండల కార్యదర్శి మజీద్, ఆధ్వర్యంలో బుధవారం సీపీఐ పోరుబాట మహా ధర్నా కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రస్తుతం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయల నుండి ఐదు లక్షల రూపాయల వరకు పెంచాలన్నారు. జగనన్న కాలనీలో రోడ్లు, డ్రైనేజీ

కాలువలు, నిర్మాణంతోపాటు అనేక మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.. ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు సంతకాలు సేకరించి ఫిబ్రవరి 22న విజయవాడలో మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. సీపీఐ నాయకులు ఏసేపు, జగనన్న కాలనీ బ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రమజీవి శ్రమ రోడ్డుపాలు

విశాలాంధ్ర-అవుకు : జీవిత చక్రం తిరగాలంటే కుమ్మరి చక్రం ఆడాల్సిందే, మట్టి మనిషికి పట్టేడు అన్నం కరువు అయినా వదలకుండా మట్టి పాత్రలను తయారు చేస్తున్న శ్రామికులు. మట్టి పాత్రలు తయారు చేయడం ఒక రకమైన కష్టం అయితే వాటిని రవాణా చేయడం కూడా తలకు మించిన భారంగా మారింది. అనంతపురం జిల్లా ఎల్లనూరు గ్రామంలో తయారుచేసిన మట్టికుండలను నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రామాపురం వద్ద గతుకులమయమైన రోడ్డులో బోల్తా పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సుమారుగా 50వేల రూపాయల సరుకుతో ఆటో వెలుచుండగా గతుకుల రోడ్డులో అదుపుతప్పిన ఆటో ప్రమాదానికి గురై బోల్తాపడడంతో అందులో ఉన్న సరుకులో సుమారుగా 25 వేల రూపాయలు విలువ గల మట్టి పాత్రలు పగిలిపోయాయని బాధితులు వాపోయాడు. ఇలాంటి గతుకుల మయమైన రోడ్డులో సరుకు రవాణా చేయడం తలకు మించిన భారంగా మారిందని వాపోయాడు. జాతీయ

రహదారి అధికారుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా గుంతల మయమైన రోడ్డులో తరుచూ ప్రమాదాలు జరుగుతూ ఉన్న అధికారులలో ఎలాంటి చలణం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రహదారులకు అభివృద్ధికికోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ జాతీయరహదారిలో గుంతలు వారి మాటలను వెక్కిరిస్తున్నాయని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ జాతీయ రహదారి అధికారులు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మతులు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

ఇంటి నెంబరు మార్చి ఆక్రమించారు

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఉమ్మడిగా ఉన్న మా జేజి నాన్న ఇంటిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి స్వాధీనం చేసుకున్నారని తప్పుడు ఇంటి నెంబరు నమోదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని కోళ్ల బాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వెంకటేశ్వర్లు నంద్యాల జిల్లా కలెక్టర్ కు స్పందంలో ఫిర్యాదు చేశారు. ఈ అభియోగాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం నందికొట్కూరు ఇఓఆర్డీ సుబ్రహ్మణ్యం శర్మ గ్రామ పంచాయితీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.పంచాయతీ కార్యదర్శి ని విచారించి వివరాలు సేకరించారు.ఇంటి యజమాని కృష్ణుడు, ఫిర్యాదు దారుడు వెంకటేశ్వర్లను విచారించి వివరాలు తెలుసుకున్నారు.ఇరువురి వాదనలను అభ్యంతరాలు నమోదు చేసుకుని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను పంపనున్నట్లు ఇఓఆర్డీ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 5 వ సచివాలయం పరిధిలోని యేసునాథపురంలో పర్యటించారు. విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్.వి జగన్ మోహన్ రెడ్డి తో కలిసి ఆయన గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవరత్నాలలో భాగంగా ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ కంబగిరి, హౌసింగ్ ఏఈ నరసింహ, కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి, బాలబ్బి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు దామోదర్ రెడ్డి, రఘు, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

విశాలాంధ్ర-మిదుతూరు : జగనన్న లేఅవుట్ లో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో నాగ శేషాచలం రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని బన్నూరు మాసాపేట, కలమందలపాడు తదితర గ్రామాల్లో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను తహశీల్దార్ సిరాజుద్దీన్, హౌసింగ్ డీఈ ప్రభాకర్ , ఎంపీడీవోలు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ళ నిర్మాణాలను ఉగాది లోపు పూర్తిచేయాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజు లబ్ధిదారులతో మాట్లాడి వారు కట్టిన నిర్మాణం ఏ ఏ స్టేజిలో ఉందో వాటిని టాగింగ్ చేసి వాటిని ఏం బుక్ లో రాసి వాటి బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని వారికి అవసరమైన సామ్రాగ్ని అందించాలని సూచించారు. ఆర్థికంగా లేని లబ్ధిదారులకు పొదుపు గ్రూపు నుండి రుణాలు ఇప్పించాలని వారికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులకు హెచ్చరించారు.హౌసింగ్ ఏఈ ,పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్మశానానికి స్థల సేకరణ

విశాలాంధ్ర-రుద్రవరం : మండలంలోని ఎల్లవత్తుల గ్రామంలో స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించి స్మశానానికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తహసిల్దారి వెంకట శివ అన్నారు. బుదవారం ఆయన సిబ్బందితో కలిసి గ్రామ సమీపంలోని106 సర్వేనెంబర్ లో గల 0.30 ఎకరాల భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉన్న ఈ భూమిని కొలతలు వేయించి అందులో ఉన్న పిచ్చి మొక్కలు , కంప చెట్లను తొలగించాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులకు 30 సెంట్లు స్థలాన్ని కొలతలు వేసి స్మశాన వాటిక కోసం గ్రామస్తులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయన వెంట వీఆర్వోలు వెంకటనారాయణ, మల్లేశప్ప, రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

వైద్య అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దులు మృతి

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన పబ్బతి సాంబశివుడు అనే రైతుకు చెందిన ఒంగోలు జాతి కోడెదూడ ముద్ద చర్మం అనే వ్యాధితో మంగళవారం చనిపోగా బుధవారం మరో ఎద్దు అకస్మాత్తుగా మృతి చెందింది. దీంతో రైతు వాపోతూ అధికారుల నిర్లక్ష్యంతోనే లక్షా 50 వేల రూపాయలు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముద్ద చర్మ వ్యాధి విజృంభిస్తున్న తరుణంలో గ్రామంలో స్థానిక పశు వైద్యాధి అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడంతో రైతు తమకు నష్టం వాటిలిందన్నారు. గ్రామంలో స్థానికంగా ఉండి ఇలాంటి వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించి పశువులను స్వయంగా పరిశీలించి చికిత్సలు చేయవలసిన అధికారులే సెలవులలో వెళ్లడంతో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. నియోజవర్గంలో ముద్ద చర్మ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తున్నప్పటికీ అరికట్టవలసిన పశు వైద్యాధికారులు వ్యాధిని గుర్తించడంలో విఫలమైనట్లు రైతు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. విలేకరులు జరిగిన సంఘటనపై స్థానిక పశువైద్య సిబ్బందిని వివరణ కోరగా స్థానిక పశు వైద్యాధికారిణి సెలవులో ఉన్నారని ఇంచార్జ్ మాత్రం ఎవరో తనకు తెలియదు అనడం గమనార్హం.

వాహనాలతో కొనుగోలుదారుల ఇక్కట్లు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ప్రతి బుధవారం వారపు సంత నిర్వహిస్తారు. వారపు సంత కావడంతో మండల కేంద్రమైన ఉయ్యాలవాడతో పాటు చుట్టుపక్కల గ్రామాలు రూపనగుడి, ఇంజెడు, పడిగెపాడు, సుద్దమళ్ళ,ప్రజలు సంతకు వచ్చి కూరగాయలు, కిరాణా సరుకులు కొనుగోలు చేసి వారి ఊర్లకు చేరుకుంటుంటారు. అయితే ఈ సంతలో కొంత భాగంలో గ్రామానికి చెందిన కొందరు వాహనాలు నిలవడంతో విక్రయదారులు రోడ్డుకు ఇరువైపులా పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఈ రహదారిలోనే ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలుపుతుండడంతో సంతకు వచ్చిన కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే సంత నిర్వహిస్తున్నప్పటికీ కొనుగోలు దారులు ఇబ్బందులు పడుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం.

ఎన్టీఆర్‌కి ఘన నివాళి

విశాలాంధ్ర -నంద్యాల : దివంగత టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలో మాజీ మంత్రి ఫరూఖ్, మాజీ ఎమ్మెల్యే భూమా ఘన నివాళు లర్పించారు. నంద్యాల పట్టణంలోని శ్రీనివాససెంటర్ వద్ద ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి కార్యకర్తలు వెంట రాగా నేతలు భూమా, ఫరూఖ్ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నంద్యాల పట్టణంలోని తులసివనంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఫరూక్‌హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెలుగోడు : తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలోని తెలుగు గంగ రిజర్వాయర్ వద్ద గల ఆయన విగ్రహానికి టీ డీపీ నేతలు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వెలుగోడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కలాం,శేసిరెడ్డి,డాక్టర్ జాకీర్,రామానాయుడు, హిదాయత్ అలీఖాన్,ఖలీల్ ఖాన్, నాగ శేఖర్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గడివేముల:మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి టీడీపి మండల కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఘనంగానివాళిలు అర్పించారు. సర్పంచ్ రమణ మ్మ,టీడీపీ నాయకులు నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గణేష్ రెడ్డి, ఓండుట్ల గఫూర్,నంద్యాల జిల్లా ఎస్సి అధ్యక్షుడు దామోదరం నాగశేషులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బండి ఆత్మకూరు : మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తెలుగుదేశం మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ తొమ్మిది నెలలు పార్టీ పెట్టి ప్రభుత్వంలో వచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. టీడీపీ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, దూదేకుల సిద్దయ్య, కాకునూరు నాగేశ్వర్ రెడ్డి,బుగ్గ రాముడు, లాయర్ కృష్ణారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, జాకీర్ ఖాన్, అన్వర్ ఖాన్. నందయ్య. శివయ్య. బి కోడూరు చలమయ్య, అంజాద్ ఖాన్,సర్పంచ్ రామచంద్రుడు, జే రెడ్డి ,మల్లికార్జున రెడ్డి ,బాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఉయ్యాలవాడలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నరేంద్రనాథరెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ :విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారక రామారావు విగ్రహానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి, టిడిపి ట్రైనర్ ముస్తఫా,టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ జబివుల్ల, బీసీ సాధికారిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,మాజీ జడ్పిటిసి వెంకటరాముడు, టిడిపి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గౌస్ మాలిక్,తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మనోహర్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జాకీర్, ఆరో వార్డు టిడిపి ఇన్చార్జ్ ఇలియాస్, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఇక్బాల్, షఫీల్ల, మాలిక్, స్టిక్కర్ నూరా,బాబు గౌండ,కలిముల,నరేష్ వెంకటేష్, ఇస్మాయిల్,జాకీర, షెక్ష,రియాజ్‌పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి తెలుగు యువత మండల కార్యదర్శి నంద్యాల ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.టిడిపి నాయకులు ఇటిక్యాల శివారెడ్డి, అంజి, మల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని జూపాడు బంగ్లా మండల తెలుగు యువత అధ్యక్షులు మందడి

దొరబాబు రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తరిగొప్పుల గ్రామంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఆధ్వర్యంలోఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సూరావరం,ఎలనాయుడు, రాఘవేంద్ర,వడ్డే మధు, శివ, అనిల్ కుమార్, చిన్న,వెంకటేష్,ముర్తుజావలిమనోహర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన లెజెండరీ బ్లడ్ క్యాంపును శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రారంభించారు.దాదాపు 101 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పండ్లు, ఫ్రూటి, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివరామి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగూర్ ఖాన్, పట్టణ టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యాదర్శులు వేణుగోపాల్, బాషా, వెన్న శ్రీధర్ రెడ్డి, రాజా రెడ్డి, అబ్దుల్ హుస్సేన్, ముత్తు, రామమూర్తి, సతీష్, సుబ్బరాజు, ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జునైద్ బాషా పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లి: టిడిపి కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు సోదరుడు బిసి రామనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి ఘనంగా

నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిసి రామనాథ్ రెడ్డి టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన కార్యక్రమంలో యువకులు టిడిపి కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడాని అభినందించారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగిందని,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19, జనవరి 2023

పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : పట్టణం నందు తాగునీటి సమస్యను పరిష్కరించి, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ పరిధిలోకి 5 నూతన వాటర్ ట్యాంకర్స్ ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్, పట్టణ కార్యదర్శి జి రంగన్న,ఏపీ మహిళా సంఘం పట్టణ సమితి సభ్యురాలు ఈరమ్మ,నాగవేణి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ, ఏపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో పలు వార్డులలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, వేసవి కాలం రాకముందే పట్టణంలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడిందని వారు తెలిపారు. పట్టణంలో 34 వార్డులు ఉన్నప్పటికీ నీటిని సరాఫర్ చేసే 1ట్యాంకర్ మాత్రమే ఉందని ఈ ట్యాంకర్ ద్వారా నీటిని సరపరా చేయడానికి సాధ్యపడదని, వేసవి కాలం ప్రజల దహాన్ని తీర్చడానికి మున్సిపల్ నిధులతో 5 కొత్త వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య నాయకులు ఉరుకుందమ్మా, సరోజ, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు బాలరాజు, సమీవుల్లా, ప్రజా సంఘాల నాయకులు విజేంద్ర,రామంజి, రంగస్వామి, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మసీదు స్థలంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలి

విశాలాంధ్ర-కర్నూలు : నగరంలో ని బళ్లారి చౌరస్తా దగ్గర వక్ఫ్ బోర్డ్ బోర్డు స్థలంలో సర్వేనెంబర్ 31 1 ఆలీ సాహెబ్ మసీదు భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని కూల్చివేయాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్, ఇన్సాఫ్ నాయకులు అబ్దుల్ సుకుర్ మహమ్మద్, అలీ. శాలి భాష మహమ్మద్. హుస్సేన్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో కేసీ తరుణ్ రెడ్డి, కేసీ శ్రీనివాసరెడ్డి ఇద్దరు కలిసి మసీదు మాన్యంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ స్థలం దాదాపు 10 కోట్ల రూపాయలు విలువ చేస్తుందని తెలిపారు. కర్నూలు నగరంలో ఇప్పటికే అనేక వక్ఫ్ బోర్డ్ స్థలాలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మైనారిటీశాఖ మంత్రి దృష్టికి సీఎం దృష్టికి తీసుకుపోతున్నామన్నారు. హైకోర్టులో కూడా కేసు దాఖలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ స్థలంలో నిర్మాణ పనులు మొదలు పెడితే ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో వందల మందితో కలిసి పనులను ఆపుతామని తెలిపారు.

నేటి నుంచి కొల్లాపూర్ ఎక్స్ ప్రెస్

విశాలాంధ్ర-కోసిగి : గతంలో కరోనా కారణంగా రద్దయిన రైళ్లు నెమ్మదిగా ఒక్కొక్కటి ప్రారంభమవుతున్నాయి. ఇందులో భాగంగా కోసిగి మీదుగా వెళ్లే కొల్లాపూర్ ఎక్స్ ప్రెస్ నేటి నుంచి పునఃప్రారంభమైనట్లు స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ పవన్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ రైలు మునుగురు నుండి బెళగాం వరకు వెళుతుందన్నారు.07335 నెంబర్ గల రైలు బెళగాం నుండి ములుగురుకు వెళుతుందని కోసిగిలో రాత్రి 11 గంటల 19 నిమిషాలకు వస్తుందనీ , తిరుగు ప్రయాణంలో 07336 నెంబరు గల రైలు మునుగురు నుండి బెళగాం వరకు వెళుతూ కోసిగి లో తెల్లవారుజామున 4 గంటల 24 నిమిషాలకు వస్తుందన్నారు. ఈ రైలు కేవలం రెండున్నర నెలలు మాత్రమే ప్రత్యేక రైలుగా నడుస్తుందని , ఈ రెండున్నర నెలలలో టికెట్లు ఎక్కువగా అమ్ముడు పోతే రైలును రెగ్యులర్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.

గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర-వెల్దుర్తి : జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇంటికి 1,50,000 నుంచి 5 లక్షల రూపాయలకు పెంచాలని,టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు పంపించాలని కోరుతూ సిపిఐ పోరుబాట గోడపత్రిక విడుదల చేస్తున్న సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ ,పట్టణ కార్యదర్శి గిరిబాబు ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జి.మాధవ్ కృష్ణ ,బాలరాజు ,బిల్డింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగమద్దయ్య ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి రాజు , పట్టణ కార్యదర్శి చిన్నమాదులు, ఆటో నాయకులు అయ్యా ,త సిపిఐ నాయకులు ఎల్లప్ప పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు నెరవేర్చడం చంద్రబాబుకే సాధ్యం

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : దివంగత నేత ఎన్టీఆర్ ఆశయాలు నెరవేర్చడం ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యపడుతుందని కర్నూల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఇతర నేతలతో కలిసి ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్షయ బ్లడ్ బ్యాంకులో ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ డోనేషన్ క్యాంపును ప్రారంభించారు. అంతకుముందు భరత్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలన్న ఉద్దేశంతో రూ.2 కే కిలో బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తక్కువ కాలంలోనే అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు. ఇక ఎన్టీఆర్ పేరున్న హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చడం మంచిది కాదన్నారు. దీనివల్ల విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేసే వారికి చాలా ఇబ్బందులు వస్తాయన్నారు. ఎన్టీఆర్ పేరుతో చంద్రబాబు పెట్టిన అన్న క్యాంటీన్లను కూడా ప్రభుత్వం కొనసాగించలేదన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.

విశాలాంధ్ర -హొళగుంద మండల కేంద్రమైన హొళగుందలో బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 27వ వర్ధంతిని మాజీ మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మండల కన్వీనర్ వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో వేరువేరుగా జరుపుకున్నారు .డాక్టర్ తిప్పయ్య ఆసుపత్రిలో ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్ రెడ్డి ,ఆదం ఎర్రి స్వామి ,మర్రి స్వామి, గవి సిద్దప్ప ,తిక్క స్వామి ,గాది లింగ ,అయ్యప్ప, హనుమంతు ,కన్నయ్య ,టీడీపీ నాయకులు ,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి :పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో మండల అధ్యక్షులు బలరాం గౌడ్ ఆధ్వర్యంలో పత్తికొండ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్యాంబాబు మండల సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు పుల్లగుమ్మి నాగేశ్వరెడ్డిలు ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు అనంతరం రక్తదాన శిబిరంలో రక్తదానము అందించారు. జర్నలిస్టు కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సులవల్లె జయరాముడు, రామళ్లకోట ఆచారి, జడ్పిటిసి మాజీ అజయ్ తిరుమలేష్ గౌడ్ ,చిన్న గోపాల్ గౌడ్, సుధాకర్ గౌడ్ ,మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దుర్తి : పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జ్ టిడిపి ఇన్చార్జి శ్యాంబాబు మండల అధ్యక్షులు బలరాం గౌడ్ టిడిపి నాయకులు సీనియర్ నాయకులు

బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డిలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని నిర్వహించారు.

కోడుమూరు : టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎల్లప్పనాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ భాగ్యరత్న,కేఈ రాంబాబు గౌడ్,కే మధుసూదనరెడ్డిలతో కలిసి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో అనాథలకు,అభాగ్యులకు దాతలు కెయి రాంబాబు,కేఈ మల్లికార్జున గౌడుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించి,వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టెలిఫోన్ రాముడు,లక్ష్మయ్య శెట్టి, గోరంట్ల తిరుమలనాయుడు,గోపాల్ నాయుడు,భాస్కర్,ఇంతియాజ్, చిల్లబండ భాషా,కృష్ణమూర్తి , పాల్గొన్నారు.

పెద్దకడబూరు :మండల కేంద్రమైన పెద్దకడబూరులో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నరవ రమాకాంతరెడ్డి ఇంటి నుంచి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, టౌన్ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి మీసేవ ఆంజనేయులు, నాయకులు మధుసూదన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, దశరథరాముడు,వీరేష్ గౌడ్, అంజి, నరసన్న, ముక్కన్న, మునెప్ప, నర్సిరెడ్డి, ఈరన్న, వెంకటరామిరెడ్డి, రంగన్న, నర్సింహులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : టీడీపీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు ఎన్టీఆర్ 27 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పాణ్యం నియోజకవర్గంలో మాధవి నగర్లో గౌరు వెంకట రెడ్డి దంపతుల స్వగృహం నందు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఉచిత అన్నదానం కార్యక్రమం మరియు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, 19వ వార్డు టీడీపీ ఇన్చార్జి ప్రభాకర్ యాదవ్, నన్నూరు టిడిపి విశ్వేశ్వర్ రెడ్డి, దొడ్డిపాడు భాష,పాణ్య& నియోజకవర్గ పరిధిలో ఉన్న ఓర్వకల్లు,గడివేముల, పాణ్యం, కల్లూరు మండలాలు మరియు,అర్బన్ పరిధిలో ఉన్న 16 వార్డ్ ల నాయకులు,కార్యకర్తలు,యువకులుభారీ సంఖ్య లో స్వచ్ఛందంగ తరలి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.

నందవరం : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశయ సాధనాలకు అందరూ కృషి చేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయ్ మాధవరావు అన్నారు. బుధవారం నందవరం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో. స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టీడీపీ నాయకులు పెద్దరాముడు,విశ్వనాథ్,రాహిమాన్, భీమన్న,వీరేష్ ,మల్లి,గిర్ని ఈషా,షరీఫ్,ఈరన్న పాల్గొన్నారు.

కోసిగి : రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాలకు అత్యున్నత స్థానం కల్పించిన ఘనత, యుగ పురుషుడైన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, సీనియర్ నాయకులు రామిరెడ్డి, టిడిపి టౌన్ అధ్యక్షులు నర్సిరెడ్డి లు అన్నారు.బుధవారం స్థానిక కోసిగయ్య ఆవరణం పక్కన మోరి పైన స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి నిర్వహించి ,చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రణతిక్కన్న, పులుసు శివన్న, సొట్టయ్య, గాలం వీరేష్, నారాయణ, పోతుల తిక్కన్న, పోతుల నాగరాజు, పోతుల వీరారెడ్డి, శంకరయ్య, పల్లెపాడు బుజ్జి, వీరేష్, జుమ్మాలదిన్నె ఎంపిటిసి మెంబర్ హనుమంతు ,మైనార్టీ నాయకులు ఖలందర్ భాష,ఫారూఖ్, అబ్దుల్ భాష, కరిముల్లా, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

కౌతాళం : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిక్క రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు పనిచేసిన మహానుభావుడని, తెలుగు భాష కొరకు, సినీ , రాజకీయ రంగాల రంగాలలో తనదైన శైలిలో ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, టు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడిగొప్ప గౌడ్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, రాజబాబు, రాజానందు,, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ పరీక్షలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 19వ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన జరిగే కానిస్టేబుల్ మోడల్ పరీక్షను కర్నూలు జిల్లాలో కూడా అధిక సంఖ్యలో కానిస్టేబుల్ అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి లు పిలుపునిచ్చారు .బుధవారం సీఆర్ భవన్ నందు పత్రికా విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి ఈనెల 22వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. 19వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకి కర్నూల్ నగరంలో మోడల్ కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారి పేర్కొన్నారు .ఈ పరీక్ష విజేత కోచింగ్ సెంటర్లు ఎస్వీ కోచింగ్ సెంటర్,ప్రదీప్ అకాడమీ,నాలుగు సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మాడల్ పరీక్ష వ్రాయాలనుకున్నవారు మధ్యాహ్నం 1:30 సమయం లోపు పై కోచింగ్ సెంటర్లలో మీ పేరు నమోదు చేయించుకుని పరీక్షలు రాయాలని వారు తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు సెల్ 9703177579, 918688331321, 9 550275650, 919177388618 నెంబర్లకు సంప్రదించగలరని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బీసన్న, నగర నాయకులు రామంజి ,ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మునిస్వామి పాల్గొన్నారు.

తప్పుడు ధృవపత్రాలు సమర్పించారు... విచారణ చేయాలి

విశాలాంధ్ర -కర్నూలు : దేవనకొండ మండలం తువ్వదొడ్డి గ్రామ అంగన్‌వాడి టీచర్ పోస్టుకు తమ గ్రామానికి చెందిన వారు అనర్హులు, తప్పుడు ధృవపత్రాలు సమర్పించారని విచారణ చేపట్టి అర్హులైన వారికే పోస్టు ఇవ్వాలని తువ్వదొడ్డి గ్రామానికి చెందిన సుదర్శన్‌రెడ్డి బుధవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జ గన్నాథం, పీ రామకృష్ణారెడ్డిలతో కలసి కలెక్టర్ కోటేశ్వరరావుకు పిర్యాదు చేశారు. అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు 20 సంవత్సరాల వయస్సుతోపాటు తప్పుడు ధృవపత్రాలు సమర్పించినట్లు వారు పిర్యాదు చేశారు. దీనిపై ఇప్పటికే ఐసీడీఎస్ పీడీకి పిర్యాదు చేశామని తమరు న్యాయం చేసి అర్హులైన వారికి పోస్టు వచ్చేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.

చైర్ పర్సన్ పదవికి రాజీనామా

విశాలాంధ్ర-మద్దికెర:మండల కేంద్రమైన మద్దికెర ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ కరణం ప్రమీలమ్మ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.బుధవారం ఆమె ఓ ప్రకటనలో 01.07. 2021 నుండి పదవీ బాధ్యతలు చేపట్టానని,అయితే నా వ్యక్తిగత కారణాల వలన పదవీ బాధ్యతలను నిర్వర్తించలేక పోవుచున్నానని అందువల్ల రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు తమ రాజీనామా పత్రాలను ది కమిషనర్ ఫర్ కో ఆపరేషన్, రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీ గుంటూరు కార్యాలయానికి , డివిజనల్ సహకార అధికారి ఆదోని కార్యాలయాలకు అందించామన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం లో ఉపాధి పనులు పనులు పరిశీలించిన డ్వామా పిడి అమర్ నాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, అనంతరం ఉపాధి గూర్చి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పేదరికం నిర్మూలన కోసం వేరే రాష్ట్రాలకు, జిల్లా లకు వలసలు వెళ్లకుండా ఉన్నచోటూనే పని కలిపించడం జరుగుతుంది అన్నారు. అంతే గాక ప్రస్తుతం ఉపాధి దినసరి కూలీ 257 రూపాయలు ఉంది అని గుర్తు చేశారు. ఏపియం కృష్ణ మూర్తి, ఈసి రంగస్వామీ, ప్లాంటేషన్ సూపర్ వైజర్ రత్నం,ఉపసర్పంచ్ సులోచనమ్మ భర్త, యంపిటిసిశ్రీనివాసులు,నాయుకులు చాప ఈరన్న, వాల్మీకి రాఘవేంద్ర సీనియర్ మేటు మధు, నాయుకులు నాగన్న, యేసేపు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-సి.బెళగల్ : మండల పరిధిలోని చింతమాను పల్లి గ్రామంలో రైతు మాన్దొడ్డి మిరప పంట పొలం నందు మిరప పంట సాధారణ పంట కోత ప్రయోగంను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం మిరప పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ మిరప పంట లో మొదటి కోత ప్రయోగం నందు ఐదు ఇంటూఐదు మీటర్ల చొప్పున 13 కేజీల సాధారణ దిగుబడి వచ్చిందని మిగతా రెండు కోతల సగటును ప్రభుత్వం నివేదిక సమర్పిస్తామని వ్యవసాయాధికారి తెలియజేశారు. రైతు మాన్దొడ్డి ,వ్యవసాయ సిబ్బంది ప్రవీణ్, వెంకటేష్ ఆర్ బి కే మిత్ర దస్తగిరి తదితర రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర-ఆస్పరి : రాష్ట్రంలో సహకార బ్యాంకులు, సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా కేడీసీసీ డైరెక్టర్ గా రెండవసారి కొనసాగిన సందర్భంగా మూలింటి రాఘవేంద్ర, ఆయన సతీమణి ఆస్పరి మేజర్ పంచాయితీ సర్పంచ్ మూలింటి రాధమ్మ, కుటుంబ సమేతంగా కలిసి మంత్రికి, ఆయన సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా మంత్రి, ఆయన సోదరుడు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు లను వారు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ సహకార రంగం బలోపేతం చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామంలో 25సెంట్ల లో ఒక గిడ్డంగి సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్మిస్తున్నామని, ఆ గిడ్డంగులని వేర్ హౌస్ గిడ్డంగులగా, మార్కెటింగ్ ప్రోసెస్ యూనిట్లుగా వినియోగించుకోవచ్చు అన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలకవర్గం పదవీ కాలాన్ని జులై 17 వరకు పొడగించినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కేడీసీసీ బ్యాంకు ఖాతాదారులకు, రైతులకు, ప్రజలకు స్ఫూర్తిదాయక సేవలు అందించాలని జిల్లా డైరెక్టర్ రాఘవేంద్రకు సూచించారు. అనంతరం జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర మాట్లాడుతూ జిల్లా కేడీసీసీ డైరెక్టర్ గా రెండవసారి నన్ను కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉదని, ముఖ్యమంత్రికి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులకు ఎంతో రుణపడి ఉంటానని, రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్, వార్డు సభ్యులు అలీ భాష, హర్ష, సిద్దు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

DOCUMENT MISSING

I, KOPPARAPU RAMAIAH S/o.CHINNA SUBBA RAYUDU H.No:2-317B, Ustepalli Street, Near Geetha Mandir, One Town, Kurnool dist., I lost My Original Property Document while I was tranvelling from my house to Government General Hospital, Kurnool on 10.01.2023, Plot No:524, Survey No:507, extent of 100 Square Yards, Hayath Nagar Mandal, Hyderabad, Ranga Reddy dist, TS State Contact No:9030869914.

నిండుకుండలా ప్రవహిస్తున్న ఎల్ఎల్సీ కాలువ

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో ప్రవహించే ఎల్ఎల్సి కాలువ ద్వారా ఆయకట్టు భూముల్లో రబి సీజన్ వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.హొళగుంద వద్ద ప్రవహించే ఎమ్మెల్సీ కాలువ బుధవారం నిండుకుండలా ప్రవహించింది .ఎల్ ఎల్ సి అధికారుల లెక్కల ప్రకారం హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్ 163 అడుగులకు గాను 1620 అడుగులు నీటి లభ్యత ఉన్నాయి .డామ్ లో వరద ప్రవాహం పూర్తిగా తగ్గిపోయింది .61 టిఎంసి నీరు డ్యామ్ లో నిల్వ ఉన్నాయి .రాయ బసవ కెనాల్ కు 70 క్యూ సెక్కు లు, ఎల్ బి ఎం సి కాల్వకు 35 70 క్యూ సెక్కులు నీటి ప్రవాహం కొనసాగుతుంది .జిందాల్కు 30 క్యూ సెక్కులు , పవర్ కెనాల్ కు 27 0 8 క్యూ సెక్కులు హెచ్ ఎల్ సి కాల్వకు 24 అరవై రెండు క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు .కాలువ నిండుగా ప్రవహించడం వల్ల సాగు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. వేసవి ఎండలు ప్రారంభమైతే ఎల్ఎన్సి కాలువ నీటికి డిమాండ్ పెరుగుతుందని ఆయకట్టు రైతులు పేర్కొన్నారు .కాలువలో నీరు పూర్తిస్థాయి నీటిమట్టంతో ప్రవహించడం వల్ల ఆయకట్టు రైతులు . ఖరీఫ్ పంటలు ఎలాగోలా కష్టపడి నష్టపోయామని రబి పంటలపై ఎక్కువ ఆశ పెట్టుకున్నామని ఆయకట్టు రైతులు తెలిపారు .ఎల్ఎల్సి అధికారులు చర్యలు తీసుకొని ఆయకట్టు భూములకు సక్రమంగా నీరు అందించి పంటల దిగుబడికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.